
సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి..
www.suryaa.com
EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
ఆదివారం
11-05-2025
పేజీలు: 02



# టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్?

## త్వరలోనే టీమిండియా టెస్టు జట్టు ప్రకటన
## ఇంగ్లండ్‌తో సిరీస్ నేపథ్యంలో బీసీసీఐ కసరత్తులు
## నూతన కెప్టెన్, వైస్ కెప్టెన్‌తో ఇంగ్లండ్‌కు భారత్

టీమిండియా టెస్టు సెలక్షన్ కోసం బీసీసీఐ చాలా కసరత్తులు చేసింది. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియా నూతన కెప్టెన్‌తో పాటు నూతన జట్టును కూడా బీసీసీఐ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలోనే టీమిండియా టెస్టు కెప్టెన్‌గా శుభమన్ గిల్‌ను, వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్‌ను నియమించనున్నారు. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా వెల్లడించనుంది. టీమిండియా వైస్ కెప్టెన్‌గా ఉన్న జస్ప్రీత్ బుమ్రాని సారథిగా ప్రకటించాలని అనుకున్నప్పటికీ.. గాయాల బెడద వెంటాడుతుండటంతో బుమ్రాని పక్కన పెట్టాల్సి వచ్చింది. రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు కీలక నిర్ణయం తీసుకున్నాడు. తాజాగా రెడ్‌బాల్ ఫార్మాట్‌లో కెప్టెన్ ఎవరు ? అనే చర్చ సాగుతున్నది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా రోహిత్ తొలి టెస్టులకు దూరమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ మ్యాచ్‌లో టీమిండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా టెస్టులకు యువ బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్‌గా ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తున్నది."విరాట్ కోహ్లిని ఇంగ్లండ్ సిరీస్‌కు టీమిండియా కెప్టెన్‌గా చేయాలని సెలక్టర్లు అనుకున్న విషయం నిజమే. అయితే, 25 ఏళ్ల శుభమన్ గిల్‌కు ఇప్పుడే సారథ్య పగ్గాలు అవసరమా అని అనుకున్నారు.. కానీ బుమ్రా ఫిట్‌నెస్ కారణంగా గిల్‌కు కెప్టెన్సీ ఇవ్వాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని కమిటీ డిసైడ్ అయింది" ఓ బీసీసీఐ సోర్స్ నేషనల్ మీడియాకి వెల్లడించారు. జూన్ 24 నుంచి ఇంగ్లండ్‌తో మొదలయ్యే టెస్టు సిరీస్‌కు త్వరలోనే టీమిండియా జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఒక వారం రోజుల్లోనే ఈ ప్రక్రియ కూడా పూర్తవుతుంది. ఓ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి టీమిండియా నూతన కెప్టెన్‌తో పాటు జట్టును కూడా ప్రకటించనున్నారు. ఈ పర్యటన కోసం టీమిండియా ఏ జట్టును కూడా బీసీసీఐ సెలక్ట్ చేస్తోంది. దాదాపు రెండు నెలల పాటు టీమిండియా ఇంగ్లండ్ టూర్‌లో ఉండనుంది. ఎన్నో నాటకీయ పరిణామాల నేపథ్యంలో టీమిండియా నూతన టెస్టు కెప్టెన్‌గా ఓ యువ ఆటగాడికి పట్టం కట్టనున్నారు. రోహిత్ శర్మ రిటైర్మెంట్, విరాట్ కోహ్లి టెస్టులకు గుడ్ బై చెప్పాలనుకోవడం ఇలా టీమిండియాకు వరుస షాక్‌లు తగిలాయి. ఇన్ని నాటకీయ పరిణామాల తర్వాత మొత్తానికి టీమిండియా నూతన టెస్టు సారథిగా శుభమన్ గిల్‌కు బీసీసీఐ పట్టం కట్టనుండటం దాదాపు ఖాయమైందనే చెప్పొచ్చు.



# త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ కీలక భేటీ

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసంలో కీలక సమావేశం జరుగుతోంది. త్రివిధ దళాధిపతులతోపాటు సీడీఎస్ అనిల్ చౌహాన్, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మోదీ ఆదివారం ఉదయం భేటీ అయ్యారు. కాల్పుల విరమణ అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు, సరిహద్దుల వద్ద తాజా పరిస్థితిపై వారు చర్చిస్తున్నారు. అంతేకాదు సోమవారం పాక్‌తో జరగనున్న చర్చల అంశంపై కూడా సమీక్ష నిర్వహిస్తున్నారు. భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలతో కొనసాగుతున్న యుద్ధ వాతావరణం కొంత తేలికపడింది. కాల్పుల విరమణకు పాకిస్థాన్ ప్రతిపాదించగా అందుకు భారత్ అంగీకరించింది. పూర్తిస్థాయిలో, తక్షణ కాల్పుల విరమణకు రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. రెండు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. తదుపరి కార్యాచరణ కోసం రెండు దేశాల డీజీఎంవోలు ఈ నెల 12న మరోసారి సమావేశం కానున్నట్టు తెలిపారు.

# తెంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

తెంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలు విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌తోపాటు ఇంజినీరింగ్ విద్యార్థుల ర్యాంకులను ప్రకటించారు. అభ్యర్థులు తమ ఫలితాలను eapcet.tgche.ac.in/ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. కాగా, ఈసారి ఫలితాలు నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్‌కే వచ్చేలా ఏర్పాటు చేశారు.ఇంజినీరింగ్, ఫార్మ, అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం టీజీఎప్‌సెట్ పరీక్షను నిర్వహించారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ఎంట్రెన్స్ పరీక్షలు పూర్తవగా, మే 2 నుంచి




4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది, ఇంజినీరింగ్ విభాగంలో 2,07,190 మంది విద్యార్థులు హాజరయ్యారు.




# విజయ్ సేతుపతి 'ఏస్' ట్రైలర్ విడుదల

తమిళ కథానాయకుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏస్ (Ace). 'ఒరు నల్ల నాల్ పాత్తు సొల్రెన్' చిత్రంతో విజయ్‌తో కలిసి పనిచేసిన ఆరుముగకుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. 'ఏస్' చిత్రంలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించగా, యోగి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. 7Cs ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ నిర్మిస్తుంది. ఈ చిత్రం మే 23, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంతో రుక్మిణి వసంత్ తమిళంలో అరంగేట్రం చేస్తోంది. అలాగే, యోగి బాబు కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. దివ్య పిళ్లై, బబ్లూ పృథ్వీరాజ్, బి.ఎస్. అవినాష్, ముత్తు కుమార్, రాజ్ కుమార్, డెనెస్ కుమార్, ఆల్విన్ మార్టిన్, ప్రిస్సిల్లా నాయర్, జాస్పర్ సుపయ్య, కార్తీక్ జై, నాగులన్ మరియు జహ్రినారిస్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# దీపావళికి 'డ్యూడ్'

లవ్‌టుడే' 'డ్రాగన్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యాడు తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'డ్యూడ్'. కీర్తిశ్వరన్ దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. మమిత బైజు కథానాయిక. శనివారం ఈ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో హీరో ప్రదీప్‌రంగనాథన్ చేతిలో మంగళసూత్రం పట్టుకొని ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు.




# నిర్మల్‌లో ఘోర రోడ్డుప్రమాదం..

నిర్మల్ జిల్లా నీలాయిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున నీలాయిపేట వద్ద డీసీఎం, కారు ఢీకొన్నాయి. దీంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జు కావడంతోపాటు వెనుక టైర్ ఊడిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న తండ్రీ కూతురు అశోక్ (45), కృతిక (20) అక్కడికక్కడే మృతిచెందారు. కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రుని దవాఖానకు తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.

# బోల్డ్ లుక్‌తో నేపాలీ నటి

ఇంతలో, అదితి తాజా చిత్రాలు సోషల్ మీడియాలో వచ్చాయి, అందులో అదితి బుధతోకి తన బికినీ ఫోటోలు మరియు అందమైన రూపంతో ఇంటర్నెట్‌లో మరోసారి సంచలనం సృష్టించింది.నేపాలీ బ్యూటీ అదితి బుధతోకి తన గ్లామరస్ స్టైల్ కు చాలా ఫేమస్. తన అందంతో అందరి హృదయాలను గెలుచుకున్న అదితి, ప్రతిరోజూ అందరి దృష్టిని ఆకర్షించేది.ఇంతలో, నేపాలీ నటి తాజా చిత్రాలు సోషల్ మీడియాలో వచ్చాయి. ఈ ఫోటోలో అదితి బుధతోకి తన గ్లామరస్ లుక్ తో ఇంటర్నెట్ లో సంచలనం సృష్టించింది. నేపాల్ ప్రసిద్ధ నటీమణుల గురించి మాట్లాడుకుంటే, అదితి బుధతోకి పేరు ఖచ్చితంగా చేర్చబడుతుంది. అదితి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దీనివల్ల అతని ఫోటోలు మరియు వీడియోలు తరచుగా అభిమానులలో చర్చనీయాంశంగా మారతాయి.ఇదిలా ఉండగా, మంగళవారం, అదితి బుధతోకి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో తన తాజా ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలో తన బోల్డ్ లుక్ తో నేపాలీ నటి అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రాలు చూస్తే అదితి బుధతోకి నిజ జీవితంలో ఎంత హాట్ గా ఉందో మీకు సులభంగా అర్థమవుతుంది.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
EVENING EDITION 4PM




## మళ్లీ మెగాఫోన్ పట్టిన విశ్వక్ సేన్

టాలీవుడ్ నటుడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటుడిగా, దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. నటుడిగా 'ఈ నగరానికి ఏమైంది' వంటి హిట్ తర్వాత మంచి ఊపు మీద ఉన్న సమయంలో 'ఫలక్‌నుమా దాస్ అంటూ వచ్చి అటు నటుడిగా ఇటు దర్శకుడిగా, నిర్మాతగా విజయం అందుకున్నాడు. అయితే ఈ సినిమా అనంతరం మళ్లీ మెగాఫోన్ పట్టి 'దాస్ కా ధమ్కీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బెడిసికొట్టింది.దర్శకుడిగా ఆయనపై విమర్శలు రావడంతో, విశ్వక్ కొంతకాలం దర్శకత్వానికి దూరంగా ఉండి తన నటనపై దృష్టి సారించాడు. అయినప్పటికీ, ఆయన నటించిన పలు సినిమాలు వరుసగా పరాజయం పాలయ్యాయి. ముఖ్యంగా 'లైలా' చిత్రంపై తీవ్రమైన విమర్శలు వచ్చాయి. దీంతో విశ్వక్ స్వయంగా అభిమానులకు క్షమాపణ చెప్పి, ఇకపై మంచి చిత్రాలను ఎంచుకుంటానని హామీ ఇచ్చాడు.



## అగ్రికల్చర్, ఫార్మాలో అబ్బాయిలదే హవా.. ఇంజినీరింగ్‌లో ఏపీ విద్యార్థికి టాప్ ర్యాంక్

తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని తన నివాసంలో అధికారులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో అబ్బాయిలు పైచేయి సాధించగా, ఇంజినీరింగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థికి మొదటి ర్యాంక్ వచ్చింది. అగ్రి, ఫార్మా విభాగంలో మొదటి పది ర్యాంకుల్లో ఒకే ఒక్క అమ్మాయి ఉండగా, మేడ్చల్ జిల్లాకు చెందిన సాకేత్ రెడ్డికి టాప్ ర్యాంక్ వచ్చింది.

ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో టాప్-10 ర్యాంకులు..

1. పల్లా భరత్ చంద్ర- మన్యం జిల్లా కొమరాడ (ఏపీ)
2. ఉదగండ్ల రామచరణ్ రెడ్డి- రంగారెడ్డి జిల్లా మాదాపూర్
3. పమ్మిన హేమసాయి సూర్యకార్తీక్- విజయనగరం జిల్లా
4. మెండె లక్ష్మీభార్గవ్- నాచారం
5. వెంకట గణేశ్ రాయల్- మాదాపూర్
6. సుంకర సాయి రిశాంత్‌రెడ్డి- మాదాపూర్
7. రష్మిత్ బండారి- మాదాపూర్
8. బనిబ్రత మాజీ- బండగ్‌పేట
9. కొత్త ధనుష్ రెడ్డి- నార్సింగి, రంగారెడ్డి
10. కొమ్మ శ్రీకార్తీక్- మేడ్చల్

కల్చర్, ఫార్మసీ విభాగంలో..

1. పెద్దక్కగారి సాకేత్‌రెడ్డి- నిజాంపేట, మేడ్చల్
2. సబ్బాని లలిత్ వరేణ్య- కరీంనగర్
3. చాడా అక్షిత్- వరంగల్
4. పెద్దింటి రాచర్ల సాయినాథ్- కొత్తకోట
5. బ్రాహ్మణి- మాదాపూర్
6. గుమ్మడిదల తేజస్- కూకట్‌పల్లి
7. అఖిరానంద్‌రెడ్డి- నిజాంపేట
8. భానుప్రకాశ్‌రెడ్డి- సరూర్‌నగర్
9. శామ్యూల్ సాత్విక్- హైదర్‌గూడ
10. అద్దుల శశికిరణ్‌రెడ్డి- బాలాపూర్

## మృణాల్‌తో ప్రేమాయణం.. పెళ్లి వార్తలపై స్పందించిన సుమంత్

ఈ మధ్య సోషల్ మీడియాలో సెలబ్రిటీలకి సంబంధించి వస్తున్న వార్తలలో నిజాలు ఉండడం లేదు. కొందరు కావాలని గాసిప్ క్రియేట్ చేసి అభిమానులని తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ మధ్య హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌తో సుమంత్ చాలా క్లోజ్‌గా ఉన్న ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అయింది. దీంతో వారిద్దరు ప్రేమలో ఉన్నారని త్వరలో పెళ్లి చేసుకుంటారనే ప్రచారం కూడా జరిగింది. దీనిపై సుమంత్ గానీ, మృణాల్ కాని వారి సన్నిహితులు గానీ స్పందించకపోవడంతో రూమర్లు మరింత పెరిగాయి. అయితే తాజాగా దీనిపై సుమంత్ క్లారిటీ ఇచ్చేశాడు.


కొద్దిరోజులుగా జరుగుతోన్న ప్రచారం అంతా ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. ఆ ఫోటో సీతారామం మూవీ అప్పటిదని , దాన్ని ఇప్పుడు వైరల్ చేస్తూ పెళ్లి అంటూ పుకార్లు పుట్టిస్తున్నారని అన్నారు. సీతారామం తర్వాత ఇద్దరం కలుసుకున్నదీ లేదని కూడా సుమంత్ స్పష్టం చేశారు. ఇక పెళ్లి చేసుకోవాలన్న ఆలోచన ఏ మాత్రం లేదని కూడా తేల్చి చెప్పారు. ఇలా ఉండటమే తనకు ఇష్టమని అన్నారు. రొటీన్ లైఫ్ అస్సలు బోర్ కొట్టదని, రోజు



ఐదు గంటలు సినిమాలు లేదా ఓటీటీలో బిజీగా ఉంటానని, ఆ తర్వాత జిమ్ చేయడంతో పాటు స్పోర్ట్స్ ఆడతానంటూ తెలియజేశాడు సుమంత్. దాని వలన పెళ్లి అనే ఆలోచన ఏ మాత్రం రాదని పేర్కొన్నారు. సుమంత్ ఇచ్చిన క్లారిటీ చూస్తే.. ఇక లైఫ్‌లో పెళ్లి చేసుకోవాలన్న ఆలోచనే లేదన్నట్లుగా కనిపిస్తుంది. సుమంత్‌కు గతంలోనే వివాహం కాగా, ఆ తర్వాత పలు కారణాల వలన విడాకులు తీసుకున్నారు. ఇక అప్పటి నుండి సుమంత్ సోలోగానే ఉంటున్నారు.

## హైదరాబాద్ మహానగరం ప్రతిష్ఠాత్మక 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలకు వేదికైంది

హైదరాబాద్ మహానగరం ప్రతిష్ఠాత్మక 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలకు వేదికైంది. నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ అందాల పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వసుందరి కిరీటం దక్కించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా 110కి పైగా దేశాల నుంచి వచ్చిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. మన దేశం తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ఈ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగింది. 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతాలాపనతో పోటీలు అధికారికంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా 250 మంది కళాకారులు ప్రదర్శించిన పేరిణి నృత్యం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది.



## మోటూ అని పిలిచాడని.. ఇద్దరిని కాల్చేశాడు



మోటూ అన్నందుకు ఇద్దరిని కాల్చాడో వ్యక్తి. ఉత్తరప్రదేశ్‌లోని ఖజ్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గత గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బెల్గాట్ ప్రాంతానికి చెందిన అర్జున్ చౌహాన్.. ఓ ఆలయంలో జరిగిన వేడుకకు హాజరయ్యాడు. అదే ఉత్సవానికి మంజారియాకు చెందిన అనిల్ చౌహాన్, శుభమ్ చౌహాన్ కూడా అతిథులుగా వచ్చారు. ఈ సందర్భంగా అర్జున్‌ను మోటూ అని పిలిచారు. తన ఆకృతిని తక్కువగా చేసి మాట్లాడారని వారిపై అర్జున్ కోపం పెంచుకున్నాడు. మరుసటి రోజూ అతిథులిద్దరు కారులో తమ స్వస్థలానికి బయల్దేరారు. ఈ క్రమం అర్జున్ తన స్నేహితుడైన ఆసిఫ్ ఖాన్‌తో కలిసి వారిని వెంబడించాడు. టెనువా టోల్ ప్లాజా వద్ద వారి కారును అడ్డుకున్న అర్జున్.. అనిల్, శుభమ్‌తో తగాదా పెట్టుకున్నాడు. ఈక్రమంలో సహనం కోల్పోయిన అర్జున్.. వారిద్దరిపై కాల్పులు జరిపాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై శుభమ్ చౌహాన్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేశారు. నిందితులిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారిద్దరు క్షేమంగానే ఉన్నారని చెప్పారు.

## కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన గంటల్లోనే పాక్ కవ్వింపు చర్యలు

కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనే పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మరోసారి ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్‌తో పాటు పలు సరిహద్దు రాష్ట్రాలపై డ్రోన్ల ద్వారా దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో సరిహద్దు ప్రాంతాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.శనివారం రాత్రి అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి పలు భారత భూభాగాలపై పాకిస్థాన్ దాడులకు తెగబడినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్, ఉధంపుర్‌లలో భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు చెబుతున్నారు. శ్రీనగర్‌లో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సైతం పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రయోగించిన పలు డ్రోన్లను భారత గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా ఎదుర్కొని, ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. పోఖ్రాన్‌తో పాటు



శ్రీనగర్‌లోని ఆర్మీ ప్రధాన కార్యాలయం సమీపంలో కొన్ని డ్రోన్లను కూల్చివేసినట్లు సమాచారం.ఈ దాడుల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. పంజాబ్‌లోని పఠాన్‌కోట్, ఫిరోజ్‌పుర్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, బాడ్‌మేర్‌లలో ముందు జాగ్రత్త చర్యగా పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

## పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రూ.7500 కోట్ల రుణం.. భారత్ వ్యూహాత్మక నిరసన

పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్‌తో మెరుపు దాడి చేసింది. దీంతో భారత్‌పై పాకిస్థాన్ కూడా ప్రతిదాడులు చేస్తోంది. ఇది రెండు దేశాల మధ్య ఘర్షణకు దారితీసింది. భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ.. పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుంచి భారీ ఊరట లభించింది. ఆ దేశానికి 1 బిలియన్ డాలర్ల రుణాన్ని తాజాగా మంజూరు చేసింది. ఈ రుణం, గతంలో అంగీకరించిన 7 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజీలో భాగమే. దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరపడేందుకు, బాహ్య రుణ భారం తగ్గించుకునేందుకు, విదేశీ మారక నిల్వలను మెరుగుపర్చేందుకు ఇది సహాయపడనుంది. అయితే, ఈ రుణం మంజూరుపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ ఓటింగ్ బాయ్‌కాట్ చేసింది. రుణం మంజూరు కాకుండా ఉండేందుకు భారత్ తీవ్ర ప్రయత్నాలే చేసింది. ఐఎంఎఫ్-పాకిస్థాన్ మధ్య 2024 మార్చి 25న ఒప్పందం కుదిరింది. మొత్తం 39 నెలల పాటు 7 బిలియన్ డాలర్ల ఈ రుణ ప్యాకేజీలో భాగంగా ఐఎంఎఫ్ షరతులకు పాక్




అంగీకరించింది. అందులో కార్బన్ లెవి, విద్యుత్ ధరల సమయానుకూల సవరణ, నీటి ధరల పెంపు, ఆటోమొబైల్ రంగంలో లిబరలైజేషన్ వంటి కీలక అంశాలు ఉన్నాయి.

భారత్ అభ్యంతరం ఏంటి ?

ఐఎంఎఫ్ రుణాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని భారత్ ఆరోపించింది. గత 35 ఏళ్లలో 28 ఐఎంఎఫ్ కార్యక్రమాలు చేపట్టినా, మౌలిక సంస్కరణలేమీ జరగలేదు. గత 5 సంవత్సరాల్లోనే 4 బెయిలౌట్లు పొందిన పాకిస్థాన్ ఆర్థిక నిర్వహణలో దారుణంగా ఉంద. ఇలా నిరంతరం సహాయం ఇవ్వడం విశ్వసనీయత కోల్పోయే అవకాశం ఉంని భారత్ అభిప్రాయపడింది. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై ఆర్మీ ఆధిపత్యాన్ని భారత్ తీవ్రంగా తప్పుపట్టింది. పాక్ ఆర్మీకి చెందిన పెద్ద కంపెనీలు (మిలిటరీ రన్ కన్స్యూమరైట్స్) దేశ ఆర్థిక,వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని, ఇది ఐఎంఎఫ్ సంస్కరణల ఉద్దేశాలకు విరుద్ధమని భారత్ అభిప్రాయపడింది. కాగా పాకిస్థాన్ ఇప్పటికీ భారత సరిహద్దుల్లో ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తున్న నేపథ్యంలో, ఆ దేశానికి నిధులు ఇవ్వడం అంతర్జాతీయ ప్రమాణాలకు విరుద్ధమని భారత్ అభిప్రాయపడింది. ఈ నిధులు ప్రభుత్వ ప్రోత్సాహంతో జరిగే ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగించే ప్రమాదం ఉందని భారత్ హెచ్చరించింది. ఐఎంఎఫ్ విధానం ప్రకారం సభ్యదేశాలు 'అంగీకారం' లేదా 'మౌనంగా తప్పుకోవడం అనే రెండు ఎంపికలే చూపించాలి. 'ప్రత్యక్షంగా తిరస్కరించడం' అనేది ఉండదు. అందువల్ల భారత్ మౌనంగా తప్పుకోవడం ద్వారా తన అభ్యంతరాన్ని గట్టి సంకేతంగా ఐఎంఎఫ్ వేదికకు పంపింది.



## అతుల్య రవి గ్లామర్ షో

అతుల్య రవి ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా తమిళం & తెలుగు చిత్రాలలో పనిచేస్తుంది . ఆమె 2017లో కాదల్ కన్ కట్టుదే చిత్రంతో అరంగేట్రం చేసింది మరియు యెమాలి (2018) మరియు నాడోడిగల్ 2 (2019) వంటి చిత్రాలలో కనిపించింది .అతుల్య రవి కోయంబత్తూరుకి చెందిన నటి. 21 డిసెంబర్ 1994లో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో జన్మించింది అతుల్య రవి. ఈమె అసలు పేరు దివ్య. తమిళనాడులోని కోయంబత్తూరులోని వివేకం మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసించింది.తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులోని కర్పగం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చదివింది. చెన్నైలోని SRM ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో, కోయంబత్తూరులోని శ్రీ కృష్ణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో చదువుకుంది.'పల్వాది కాదల్' అనే ఓ తమిళ యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్ ద్వారా నటనలో కెరీర్ ప్రారంభించింది ఈ వయ్యారి భామ. 2017లో కాదల్ కన్ కట్టుదే అనే ఓ తమిళ చిత్రంలో కథానాయకిగా సినీ అరంగేట్రం చేసింది ముద్దుగుమ్మ అతుల్య రవి.2018లో V. Z. దురై యేమాలిలో ప్రధాన పాత్రలో నటించింది. తర్వాత ఎన్నో హిట్ చిత్రాల్లో నటించింది ఈ చిన్నది. 2023లో యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకి జోడిగా మీటర్ అనే చిత్రంతో హీరోయిన్ గా తెలుగుతెరకు పరిచయం అయింది ఈ బ్యూటీ. ప్రస్తుతం తమిళంలో చెన్నై సిటీ గ్యాంగ్‌స్టార్స్ అనే కామెడీ హేస్ట్ చిత్రంలో నటిస్తుంది ఈ ముద్దుగుమ్మ. దీంతో పాటు డీజిల్ అనే మరో లో కథానాయకిగా నటిస్తుంది.